# నవభూమి హైదరాబాద్

07 ఏప్రిల్,2025 సోమవారం|పేజీలు:10

www.epaper.navabhoomi.in


# సీఎం సాబ్ దేఖో జరా

- మాజీ ప్రజా ప్రతినిధి చెప్పు చేతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్
- రాంపల్లి నివాస ప్రాంతాల్లో భారీ స్థాయిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు
- టౌన్ ప్లానింగ్ అధికారులు సహకారంతో జరుగుతున్న అక్రమ నిర్మాణంలో ఎవరి వాటా ఎంత
- కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా బిజెపి నేతల సెటిల్మెంట్లు
- బిజెపి లీడర్లకే మా మద్దతు అంటున్న నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు








**నాగారం, ఏప్రిల్ 06, (నవభూమి న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న మున్సిపల్ శాఖలో అధికారులు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి పరిసరాలలో ఉన్న నివాస ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్ నిర్మాణం. అంతా నా ఇష్టం.. ఏకంగా మున్సిపల్ కమిషనర్, టిపిఓలను మేనేజ్ చేసుకుంటే సరిపోలే అన్న అహంతో వ్యవహరిస్తున్న స్థానిక నాయకులు.. నేను చెప్పిందే వేదం నన్ను ఎవడు అడుగుతాడు అంటూ ఏకంగా భారీ స్థాయిలో షెడ్ల నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసం..? గతంలో ఎన్నో విధాలుగా స్థానిక ప్రజలు వ్యతిరేకించిన డబ్బులకు దాసోహం గా మారిన ప్రభుత్వ అధికారులు. స్థానిక నాయకుల అనుగ్రహంతో అందిన కాడికి దండుకోవడమే పరమావధిగా వెనకేసుకుంటున్న నాయకులు, మున్సిపల్ అధికారులు.. ఈ అక్రమ షెడ్ నిర్మాణాలను తొలగించాలంటూ స్థానికులు ఫిర్యాదు చేయడంతో కూల్చివేసేయడానికి నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుకు నిదర్శనం, మీన వేషాలు లెక్కించటం విమర్శలకు తావుతీస్తుందనడనంలో సందేహమే లేదు...?

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి అధికారుల వేటలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మున్సిపల్ అధికారులపై కూడా ఒక కన్నెయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా నిర్మాణానికి ఒక రేటును నిర్ణయించే టౌన్ ప్లానింగ్ దోపిడి వర్ణానితంగా మారింది.. అక్రమ నిర్మాణాలను తొలగించాలంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు పంపినప్పటికీ నాగారం మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, చైర్మన్లుతో పాటు మరో కొంత వ్యక్తుల మాటలు.. ఇవన్నీ కామనే సార్ ఏదో సాకు చెబుతూ స్పందించకుంటే సరిపోతుందిలే అనే విమర్శలు వెలుగులోకి వస్తున్నాయి. నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్,మాజీ బడా రాజకీయ నాయకులు, నాగారం మున్సిపల్ పరిధి మూడో వార్డులోని రాంపల్లి నివాస ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో అక్రమ నిర్మాణానికి బడా నాయకుని సహకారంతో అందిన కాడికి దండుకుంటూ స్థానిక అధికారులను కలుసునులలో వారికి కావలసినంతా ముట్టజెప్పిస్తూ...

అక్రమ నిర్మాణానికి ప్రోత్సహించేందుకు ఓ వ్యక్తి నుంచి రూ.లక్ష రూపాయలు తీసుకున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా టౌన్ ప్లానింగ్‌లో చక్రం తిప్పేందుకు ఆమెకు సైతం మామూలు చెల్లించినట్లు సమాచారం.

ఈ క్రమంలోనే అధికారులు లోపాయికారీ పర్యవేక్షణ ప్రజాప్రతినిధుల సెటిల్మెంట్లు కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నప్పటికీ ఉన్నతాధికారుల వ్యవహారం ఏ విధంగా ఉందో మరేం చెప్పకనే చెప్పినట్లు.. ఇకనైనా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత శాఖలో ఏం జరుగుతుందనేది తెలుసుకొని అవినీతి అధికారులకు హెచ్చరిక జారీ చేయాలని కోరుచున్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ

# కాంగ్రెస్‌కు మాస్ వార్నింగ్



**హైదరాబాద్ -నవభూమి బ్యూరో:** సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అపూర్వ పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ అన్నారు. విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. యూనివర్శిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ ప్రభుత్వం కుట్రలు చేస్తోందంటూ మండిపడ్డారు. నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయని అన్నారు. భూముల కోసం పోరాటం చేసిన విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని కేటీఆర్ అన్నారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని చెప్పారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులతోపాటు దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఇందుకు నిదర్శనమన్నారు.

## నీటి పంచాయతీ అధికారులతో

# ఉత్తమ్ కీలక భేటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 06:** తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం రోజూ రోజుకు తీవ్రతరమవుతోంది. అలాంటి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిట్యునల్‌లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై.. ఆ యా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు.

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్య నాథన్ వివరించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఈ ఇరు రాష్ట్రల మధ్య తరచూ చోటు చేసుకొంటున్నాయి. కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటి కంటే.. అధికంగా ఏపీ వాడేసుకొంటుందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది.

ఈ అంశంపై పలుమార్లు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధ సందర్భాల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రల మధ్య నీటి వాటా కోసం.. కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాదనలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించనట్లు తెలుస్తోంది.

# కన్నుల పండువగా శోభాయాత్ర

## భారీగా తరలివచ్చిన భక్తులు

**అఫ్జల్‌గంజ్-నవభూమి:** శ్రీరామ నవమి సందర్భంగా హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి కోఠి హనుమాన్ వ్యాయామ్‌శాల వరకు నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. తొలుత భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సీతారాంబాగ్ ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాత్రను ప్రారంభించారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ధూల్‌పేట ఆకాశపురి హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ చాలీసా పఠనం చేసి శోభాయాత్రను ప్రారంభించారు. ధూల్‌పేట నుంచి ఆనంద్ సింగ్ ఏర్పాటు చేసిన సీతారాముల పల్లకి యాత్రను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారం భించారు. ప్రధాని మోదీ నిజమైన భూములకు రక్షణ కల్పించడం కోసమే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకొచ్చారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పారు. దేశం మొత్తం మోదీ, యోగీ వైపు చూస్తోందన్నారు. రామ మందిర నిర్మాణం జరగదని ఒవైసీ భావించారని కానీ మోదీ ప్రభుత్వం రామమందిర నిర్మాణం చేసి చూపిందని రాజా సింగ్ చెప్పారు. శోభాయాత్ర శాంతియుతంగా సాగేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



# శ్రీరామనవమి వేడుకలలో గోపాల్ ముదిరాజ్ దంపతులు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈరోజు చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి గారు మరియు గోపాల్ ముదిరాజ్ భూపాల్ రెడ్డి కసిరెడ్డి శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి యాదవరావు సత్యనారాయణ మునగాల కోదండడం సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# విద్యార్థి కుటుంబానికి మహిళా కాంగ్రెస్ నేతల అండ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 (నవభూమి ప్రతినిధి ):** అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఓ విద్యార్థి కుటుంబానికి మహిళా కాంగ్రెస్ నేతలు అండగా నిలిచారు. మంచాల మండలం ఆగపల్లి గ్రామానికి చెందిన బుర్ర మనీలా రాజు దంపతుల కుమారుడు లక్కీ సిద్ధార్థ ఇటీవల మృతి చెందాడు. దీంతో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన, ఏ బ్లాక్ అధ్యక్షరాలు దూసరి లావణ్య బాల శివుడు గౌడ్ లు సిద్ధార్థ కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. వారిని ఓదార్చి బియ్యం, నూనె, నిత్యావసర వస్తువులు అందజేశి, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు

# కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం



**మేడ్చల్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** సితారాముల కళ్యాణం ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. వాడవాడల్లో సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి అంటూ భక్తి పాటలు మారుమోగాయి. దీంతో ఎటు చూసినా పండగ వాతావరణ కల్పించింది.కెవెన్ఆర్ హోమ్స్ లో మేడ్చల్ జిల్లా బహుదూర్ పల్లి లోని కేవెన్ఆర్ హోమ్స్ లో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగ వైభవంగా నిర్వహించారు సీతారాముల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందు కోసం వివాహ వేదికను సర్వాంగ సుందరంగా అలంకరించి సీతారాముల వివాహ వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ దంపతులు, శివప్రసాద్ దంపతులు శివరామ దంపతులు అభిలాష్ దంపతులు, ముని కుమార్ దంపతులు, వాసు దంపతులు, చంద్రశేఖర్ దంపతులు, పూర్ణచంద్ర దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 06 ఏప్రిల్-** మన్సూరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థానం ట్రస్ట్ చైర్మన్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగిందని తెలియజేసుకుంటూ..

**సీతారాముల కల్యాణ మహోత్సవానికి తలంబ్రాలను,పట్టువస్త్రాలు సమర్పించిన వారు:-**

ముత్యాల తలంబ్రాలను కార్పొరేటర్ గారి నివాసం నుండి ఆలయం వరకు ఎంతో ఘనంగా ఊరేగింపుతో బ్యాండు భజంత్రీలతో కొప్పుల లతా నర్సింహ్మా రెడ్డి చేతుల మీదుగా సమర్పించడం జరిగింది.

రాముల వారి తరపున నుండి కొప్పుల ఉమా సర్వేశ్వర్ రెడ్డి వారి దంపతులు సమర్పించడం జరిగింది. సీతమ్మ వారి తరపునుండి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రేఖా మధుసూదన్ రెడ్డి వారి దంపతులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నవారు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ , ఎల్బీనగర్ ఏసిపి కిష్టయ్య ,టిటిడి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి , జబర్దస్త్ కమెడియన్ రమేష్ వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరాముడి సుపరిపాలనలో ప్రజలందరూ సుభిక్షం

- సీతారాముల పవిత్ర బంధం లోకానికి ఆదర్శం
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 6:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదములు స్వీకరించి పానకం సేవించారు. ఈ సందర్భంగా శ్రీరాముడు పాటించిన ధర్మం, అందించిన సుపరిపాలన మనకు ఆదర్శం అని, లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరం అని అన్నారు. ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను శ్రీరామచంద్రుడు ఆచరించారని జగదీశ్వర్ గౌడ్ గుర్తుచేశారు. ఈ రాములోరి కల్యాణ వేడుకల్లో శేరిలింగంపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కె.సునీత ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ ముదిరాజ్, ఉరిటి వెంకట్రావు, వీరేందర్ గౌడ్, సయ్యద్ గౌస్, కట్ల శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, దశరథ్, మన్నెపల్లి సాంబశివరావు, విజయభాస్కర్ రెడ్డి, ఉదయ్ కిరణ్, భరత్, కార్తీక్ గౌడ్, సురేందర్, విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









# జమలాపురంలో వైభవంగా శ్రీ సీతారామ చంద్రుల దివ్య కళ్యాణం

**ఏర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 6 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ వకుళ్ళ మాత స్టేడియంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్యకళ్యాణం అంగరంగ వైభవంగా ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులుఘనంగా నిర్వహించారు.ఉదయం ప్రాత:కాల అర్చన, నిత్య అనుస్థానములు,హోమములు మరియు"బలిహరణ" అనంతరం శ్రీ సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా మంగళ వాయిద్యముల నడుమ వేదమంత్రోచ్చారణలతో కళ్యాణ వేదికవద్దకు జైశ్రీరామ్,జై జైశ్రీరామ్అంటూ భక్తుల శ్రీరామనామస్మరణ మధ్యనతీసు కొనివచ్చారు. శాస్త్ర యుక్తముగా గణపతి పూజ,పుణ్యాహవాచనం, మండపారాధ నలు, నవగ్రహ పూజల అనంతరం శ్రీరామచంద్రస్వామిని వరునిగా,సీతమ్మ తల్లిని వధువుగా పూజించి దేవస్థానం తరపున ఉప్పల మురళి మోహన శర్మ, దంపతులు కన్యాదాతలుగా శ్రీరామచంద్ర మూర్తికిసీతమ్మఅమ్మవారినిసమర్పించరు.బ్రహ్మశ్రీ పురాణం రవికుమార్ శర్మ సీతా రామ కళ్యాణం నిర్వహించారు.దేవస్థానం తరపున కార్యనిర్వాహణాధికారి కె జగన్ మోహన్ రావుదంపతులు,ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి శ్రీవారి తరుపున పట్టు వస్త్రములు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణమహోత్సవ కార్యక్రమాన్ని రమణీయంగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా కన్యాదానం,జిలకర బెల్లం, మంగళసూత్రం కట్టే విధానం,తలంబ్రాలు పోసే విధానాన్ని వర్ణిస్తూ ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ చేసినవ్యాఖ్యానం భక్తులను సంతోషపరిచినది.విచ్చేసిన భక్తులకు మంచినీరు ఏర్పాటు చేశారు.కళ్యాణా నికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదము వితరణ చేశారు."రామరసం"అను పిలవబడు బెల్లం పానకం,ప్రసాదం భక్తులకు అందించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్



**మేడ్చల్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)-** శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొమ్మ వెంకట్ ఆధ్వర్యంలో మేడ్చల్ ప్రధాన మార్కెట్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య యువజన సంఘ నేతలను అభినందిస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ హనుమాన్ ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందని , ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం మండల అధ్యక్షులు శ్రావణ్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి కోశాధికారి శ్రీధర్ మహిళా అధ్యక్షురాలు రాగం సంగీత సునీత సరిత ఆర్యవైశ్య యువజన సంఘం నేతలు తాళ్లపల్లి శేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ - ఏప్రిల్ 6(నవభూమి ప్రతినిధి)** శ్రీరామనవమి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ ,చిల్కానగర్ ,రామంతపూర్, మల్లాపూర్ ,హబ్సిగూడ, డివిజన్లో పలు ఆలయాలలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవాలలో ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, సీతారాముల కళ్యాణం లో పాల్గొని ఆ భగవంతునిఆశీర్వాదాలుపొందారు.అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకొర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది, తరతరాలకు ఆదర్శనీయమైనదని శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల అధ్యక్షులు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సీతారాముల కళ్యాణం చూతము రారండి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి గారు మరియు గోపాల్ ముదిరాజ్ భూపాల్ రెడ్డి కసిరెడ్డి శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి యాదవరావు సత్యనారాయణ మునగాల కోదండడం సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రమణీయం.. రాములోరి కళ్యాణం

- **స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి**





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 (నవభూమి ప్రతినిధి ):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామాలయాల్లో బాజభజంత్రీలు, వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించారు.





మేళతాళాలు, భక్తుల రామనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. కల్యాణ వేదికలను సర్వాంగసుందరంగా అలంకరించి సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో నిర్వహించిన కల్యాణోత్సవంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రుర్ గ్రామంలో శ్రీశ్రీ రంగనాయక స్వామి మందిరంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్ల సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డిలు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మంచాల మండలం రంగాపూర్ గుదిబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం, అంబోతు తండా ధర్మయ చెరువు వద్ద బుడియా బాపు పెద్దపూజలో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని నడిగడ్డ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం వభవంగ నిర్వహించారు. పట్టణ నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించి తరించారు. పలు దేవాలయాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

# వైభవంగా బొగ్గుల గుట్ట సీతారామచంద్రస్వామి కల్యాణం

- **కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత బట్టు శ్రీనివాస్**
- **అన్న ప్రసాద వితరణకు రూ. 51 వేల అందజేత**
- **ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని పూజలు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 (నవభూమి ప్రతినిధి):** యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామ బొగ్గుల గట్టు సీతారామచంద్రస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణకు రూ. 51 వేల చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్యకు అందజేశారు. అనంతరం ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి రావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన దేవుడు లేడని అన్నారు. సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని, శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలు రామరాజ్యమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అన్నారు. నమ్మి అధికారమిచ్చిన తెలంగాణ ప్రజల ధర్మాన్ని కాపాడటంలో ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన చెప్పారు. ఆ సీతారాముల ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ డైరెక్టర్లు, నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, ఓరుగంటి యాదయ్య, బోధనంపల్లి బుచ్చిరెడ్డి, ఎమ్మే అయిలయ్య, కాసాని సత్యనారాయణ, పొన్నగంటి మోహన్, కాసాని రవి, గొరిగే హరికిషన్, వరికుప్పల వెంకటేష్, రత్నాల జంగయ్య, గోవింద్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

# బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** గుంటి అంజయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి, ఉత్సవాలు ఘనంగా నిర్వహించాము అని బాలకృష్ణ తెలియజేశారు, ఆయన మాట్లాడుతూ, రాజకీయ దురంధరుడు, పరిపాలనా దక్షుడు, సంఘసంస్కర్త, అంటరానితనం పై పోరాటం చేసిన యూదుడు, అతి చిన్న వయసులోనే లెజిస్లేట్ అసెంబ్లీగా బ్రిటిష్ ప్రభుత్వం చేత ఎన్నికై తర్వాత పార్లమెంట్ మెంబర్గా, వివిధ శాఖల మంత్రిగా ప్రధాన మంత్రుల చేత మెప్పు పొందిన మేధావి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో, గౌరవ అధ్యక్షులు సిహెచ్ అశోక్, కన్వీనర్ ఎన్,బిక్షపతి, అధ్యక్షుడు వై సుధాకర్, జనరల్ సెక్రెటరీ రమావత్ రవి, లీగల్ అడ్వైజర్ రాజు అడ్వైజర్స్ : వి గోపి నాయక్, డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు, ఏం అనుమంతు, ఎం శోభమ్మ, డి విజయ్ కుమార్, ఎం శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్, ఏ దశరథ కుమార్, వైస్ ప్రెసిడెంట్, వి బాబు, ఎస్ యాదయ్య, ఎం బాలకృష్ణ, ఎస్ ఆనంద్, కే బాలాజీ, జాయింట్ సెక్రటేరియస్, ఈ లక్ష్మణ చారి, ఎం లక్ష్మయ్య, కే యాదగిరి, ఏ యాదమ్మ, జి శివకుమార్, పి జగన్నాథరావు,, ఎం చంద్రశేఖర్, వి లింగస్వామి, జై నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్ ఎం జగన్నాథం, డి నరసింహా, బి దేవేందర్, పి నరసింహా, ఎం ఆనందం, ఈ జంగయ్య, ఆర్ వెంకటేష్, డి శివప్రసాద్, ఎం నారాయణ రావు, ఎస్ జంగయ్య, ట్రెజరర్,, ఏ శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, పి లక్ష్మి, ఏ పాండు నాయక్, మల్లయ్య, వినయ్,, వి అంజయ్య, జంగయ్య, టి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో శ్రీ రామ నవమి సందర్భంగా కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో డివిజన్ లలో పలు ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ సీతరముని కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం ధర్మ మార్గంలో నడిచినవారికి శ్రీరాముడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాడు. మీరు కూడా మంచి మార్గంలో ముందుకు సాగాలని ప్రజలందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** శ్రీరామనవమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ మరియు శ్రీరామ్ నగర్ ఈస్ట్ కాలనీలలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవాలలో ముఖ్య అతిథిగా 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ,సీతారాముల కళ్యాణం లో పాల్గొని ఆ భగవంతుని ఆశీర్వాదాలు పొందారుఅనంతరం కాలనీ వాసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ రెడ్డి సురేష్ , సుధాకర్ అప్పన్న , కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీరామాలయంలో సీతారాముల కళ్యాణం

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** సూరారం కాలనీ శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని తలకించేందుకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు ఆరువేల మందికి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సూరారం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# మేడ్చల్ డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





**మేడ్చల్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్బల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, దండే రాజు , శ్రీనివాస్ గౌడ్, మార్లింగా , పవన్ పాల్గొన్నారు.డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారిని బోయినిపల్లిలో తన నివాసం వద్ద లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోటకూర వజ్రష్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరమేశ్వర్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి,కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ గార్లతో పాటు జిల్లా,మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..కుత్బుల్లాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కార్తీక్ రెడ్డి గారితో కలిసి వారి పార్టీ కార్యాలయం వద్ద వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసాను.జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాల్ రెడ్డిమేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారికి ఈరోజు పుట్టినరోజు సందర్భంగా చింతల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శ్రీరామనవమి శు భాకాంక్షలుతెలపడంజరిగింది..కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలల్లో పాల్గొని హరివర్ధన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలను హనుమంత్ రెడ్డి. మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ . మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీ . ఎస్ సంజీవరెడ్డి. 13%శీ% డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి గారు . 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లైక్ బాయ్ . 128 డివిజన్ అధ్యక్షులు పండరి రావు .అజయ్ తదితరులు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్ష్మి ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శి రఫియా బేగం,ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొలన్ జీవన్ రెడ్డి ,పంగా శ్రీనివాసరావు బిక్కన్ షా హరి వర్ధన్ రెడ్డి పార్టీ కార్యాలయం వద్ద కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న డా. కోట నీలిమ





**ఖైరతాబాద్ ఏప్రిల్ 06 (నవభూమి ప్రతినిధి)-** సనత్‌నగర్, ఏప్రిల్ 6: శ్రీరామనవమి సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఇరవైకి పైగా దేవాలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యురాలు మరియు సనత్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డా. కోట నీలిమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రీరామనవమి పర్వదినం ప్రజలందరికీ శాంతి, ఐక్యత, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు డా. నీలిమ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలిమా తో పాటు సనత్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడ్చల్ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మేడ్చల్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)-** డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డిని కలిసి బర్త్డే విషెస్ తెలిపారు. బోయినిపల్లిలోని తన నివాసంలో తోటకూర వజ్రేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల వేసి సన్మానించి,శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పెంజర్ల స్వామి



యాదవ్,కౌడే మహేష్ కురుమ,బత్తుల మధుకర్ యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రేమలత,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల సంతోష్ ముదిరాజ్,రామన్నగారి సంతోష్ గౌడ్,దుబ్బ రామస్వామి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** కార్యదర్శి ఇబ్బల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, దండే రాజు , శ్రీనివాస్ గౌడ్, మార్లింగా , పవన్ పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** ఈరోజు లిమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారిలి జన్మదిన సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కార్తీక్ రెడ్డితో కలిసి వారి పార్టీ కార్యాలయం వద్ద వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసాను

## శ్రీరామ నవమి ప్రత్యేక పూజల్లో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, డా. కోట నీలిమ



**కూకట్పల్లి 06, ఏప్రిల్ (నవభూమి):** శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు రామాలయాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **ప్రజల చైతన్యం కోసమే జ్ఞానమాల**
- **లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు పులి అనంత్ రాజ్**















**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి ,ఏప్రిల్ 6 :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు తమ తమ వంతు కృషి చేయాలని లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు పులి అనంతరాజు చెప్పారు . లోతుకుంటలో విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 109 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమ సమాజ నిర్మాణంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన ఘనత విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందని అని చెప్పారు కార్యక్రమంలో జ్ఞానమాల కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు , అస శ్రావణ్ కుమార్ ను పాల్గొన్నారు .

**మల్కాజ్గిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో 186 వ వారం జ్ఞానమాల**

మల్కాజ్గిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో ఏప్రిల్ 6 ఆదివారంతో 186వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతివారం ప్రభుద్ద భారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ , రాజా రావు ,కొలిపాక రామ్ మోహన్ ,రాజయ్య , నాయక్ ,ప్రసాద్ డాలర్ బాబూ జస్వంత్‌లు పాల్గొన్నారు

**తార్నాక చింతల్ బస్తీలో 197 వ వారం జ్ఞానమాల**

తార్నాక చింతల్ బస్తీలో గల ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి చింతల్ బస్తి స్థానికులు బస్తీ పెద్దలు కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం జ్ఞాన పూల మాల వేస్తూ నివాళు లర్పించడం ఇది 197వ వారం కార్యక్రమంలో ఎం రాజయ్య గూడ నర్సింగ్ రావు ఎండి అప్సర్ బై నర్సింగ్ రావు మల్లేష్ లు పాల్గొన్నారు

**యాప్రాల్‌లో 65 వ వారం జ్ఞానమాల**

యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో ఆదివారం జ్ఞానమాల కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతము చేశారు ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు డివై కృష్ణ ఆలూరి రామచందర్ ఎం యాదగిరి అధ్యక్షులు చిర్ర మహేష్ కుమార్ రామచంద్ర రాసిన ట్రెజరర్ కే బాలయ్య మాల పెద్దరాజు ఆలూరు రామచంద్ర ఎగుడ ప్రవీణ్ కుమార్ ఎం నర్సింగ్ రావు కాపక గోపాల్ ఎర్రల్ల మహేష్ కుమార్ కీసరి బాల నరసింహ మహిళా నాయకులు గాలం శ్రీలత మరియు పెంటమ్మ లు కార్యక్రమంలో పాల్గొన్నారు

**కౌకూర్‌లో 63 వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రేట్స్ వారి ఆధ్వర్యంలో 63వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వాదులు డిఎం శ్యామ్ రావు. ట్రెజరర్ మేకల రమేష్. పిబి రాజు. మహనీయులకు పూల మాలంకరణ చేయగా. మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ .దొంతు లక్ష్మీబాయి. హెచ్ మంగ. సలహాదారులు జి పి శ్యామ్ రావు. దళిత రత్న పోతరాజు శ్రీనివాస్.( జేబీఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహ. బత్తుల దుర్గా దాస్. బి కే శర్మ. తుమ్మల నర్సింగరావు. వై రవి. మొదలగువారు పాల్గొని జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు.

**మల్కాజ్గిరి చింతల్ బస్తీలో 13 వ వారం జ్ఞానమాల**

సమర్పించిన ఎస్.సి.వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా 13వ చింతల్ బస్తీ, మల్కాజిగిరి. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, కవిత,కుమారస్వామి,నర్సింగ్ రావు, నీలం సతీష్, జవ్వాజి రాహుల్,ఇస్మాయిల్, రాజయ్య,నాయక్, రామ్మోహన్, జస్వంత్, రఘుమూర్తి, అశోక్, పరమేష్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు

# పేకాట అడ్డగా మారిన పామ్ హౌజులు

- **చేతులు మారుతున్న లక్షల రూపాయలు**

**మేడ్చల్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** పేకాటకు అడ్డాగా మారినపామ్ జులు వారంలో సమయం దొరికింది ఉంటే చాల్ పేకాట రాయుళ్లు ఫామ్ హౌస్‌లకు చేరుకుంటున్నారు. పేకాట తో పాటు మద్యం తాగుతూ జల్సా చేస్తుంటారు. వారికి పరిపాటైపోయింది. ఈ పేకాట రాయుల్లో ఎక్కువ మంది బడా బాబులే ఉండడం తెలుస్తోంది.. మేడ్చల్ మండలం పూడూరు లోని ఫామ్ హౌస్‌లో పేకాట ఆడుతూ ఎస్ఓటి పోలీసులకు దొరికిపోవడంతో ఇంతకాలం గుట్టు చప్పుడు కాకుండా సాగిన ఈ వ్యవహారం బయట పడింది. ఇందులో నాలుగు లక్షల తో పాటు 18 మంది పేకాట రాయుళ్ల ను ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా అయోమంగా మారింది. ఎస్ఓటి పోలీసులు అదుపులో తీసుకున్న వారంతా బడా బాబులని తెలిసింది వివరాలు బయటకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

పేకాట శిబిరాలకు పూడూరు అడ్డగా మారింది. ఇక్కడ ఫామ్ హౌస్‌లు ఎక్కువగా ఉండడం.. మేడ్చల్ జిల్లాకు శివారు ప్రాంత కావడంతో పోలీసుల నిఘా కూడా తక్కువగా ఉంటుందన్న నేపంతో ఫామ్ హౌస్ లో జోరుగా పేకాట దందా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఇందులో రియల్ ఎస్టేట్



వ్యాపారులే ఎక్కువ శాతం ఉన్నట్లు సమాచారం. వీకెండ్ వచ్చిందంటే చాలు పెద్ద పెద్ద కార్లు అందులోంచి బడా నేతలు ఫామ్ హౌస్ లో చుట్టే కనిపిస్తారు. పత్తాలు ఆడడమే కాకుండా మద్యం సేవిస్తూ జల్సా చేస్తున్నారు. వీకెండ్లలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

పూడూరులోని శ్రీనివాసరావుకు చెందిన ఫామ్ హౌస్‌లో పేకాట ఆడుతూ దొరికిన సంఘటనపై మేడ్చల్ పోలీసులు విచారణ జరిపారు. మేడ్చల్ ఎస్సై అశోక్ నేత్రుత్వంలో ఫామ్ హౌస్‌లో పంచనామా చేశారు. ఈ ఘటనలో 18 మంది పేకాట రాయుళ్ల తోపాటు నాలుగు లక్షల రూపాయలు 16 సెల్ ఫోన్లను ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు పంచనామా చేశారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న పిసిసి ప్రచార కమిటీ సభ్యులు ఎల్ నర్సింహగౌడ్





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** శ్రీ సీతారామస్వామి దేవస్థానం దుండిగల్ గ్రామంలో రంగ రంగ వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు పుర ప్రముఖులు ఆధ్వర్యంలో వీర పండుగల ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణము జరిగింది ఆలయ తాత్కాలిక సమితి ఎల్ సుధాకర్ గౌడ్ ఎల్ నరసింహ గౌడ్, ఆకుల మల్లేష్ ఆకుల యాదగిరి ముత్యం రెడ్డి కుమ్మరి రమేష్ మరియు శివాజీ కమిటీ యూత్ దుండిగల్ భాను ప్రసాద్ గౌడ్ రాజు తలారి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో దుండిగల్ సిఐ శ్రీ సతీష్ ఎస్సై రంజిత్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది.

## మహతి ఆర్ట్ థియేటర్స్ వారి విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఉగాది పురస్కార స్వర్ణకలశం అవార్డు ప్రదానం



**ఖైరతాబాద్ ఏప్రిల్ 06(నవభూమి ప్రతినిధి)-** వేదిక: తెలంగాణ సారస్వత పరిషత్, ఆబిడ్స్, హైదరాబాద్.నందు మహతి ఆర్ట్ థియేటర్సవారు శ్రీ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఉగాదిపురస్కార స్వర్ణకలశం ప్రదానం ఈ సందర్భంగా. బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టూడెంట్స్ అవార్డ్స్ అందజేయ్యటం జరిగిగింది అవార్డు గ్రహీతలు ఎస్ వర్షిణి , కె లక్ష్మి నారాయణ రుదివ ,చందన, జాన్వీ మొల్ల, ఎం దీక్షిత, కె నగా సాయి సంయుక్త, లఖ్య సాయి శ్రీ, కె వైష్ణవి సాయి, 25 మంది స్టూడెంట్స్ పార్టిసిపేట్ రాఘవేంద్ర డ్యాన్స్ స్టూడియోస్ రఘు రాం గారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు అవార్డు గ్రహీతలు ధన్యవాదములు తెలిపారు

## రామాలయంలో స్వామి వారి కళ్యాణ మహెూత్సవ పూజా కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా. ఈరోజు శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ శ్రీరామ్ కుంట వద్ద రామాలయంలో స్వామి వారి కళ్యాణ మహెూత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలి

■ **పాటపై తూటా సభలో పలువురు వక్తల ఉద్ఘాటన**






**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 6 :** శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం సిద్దంకావాలని,దోపిడి పిడనలు వున్నంతా కాలం ప్రజా పోరాటాలు కొనసాగుతున్నాయని పలువురు వక్తలు ఉద్గాటించారు. ప్రజాయుద్ధ నౌక గద్దరన్న పై కాల్పులు జరిపిన రోజును గుర్తు చెసుకుంటు అదివారం నాడు గద్దర్ పౌండెషన్ అధ్వర్యంలో పాట పై తూటా ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేత పై సభ జరిగింది. సభకు ముఖ్య అధిగా హజరైన ప్రముఖ రచయిత మినా కందా స్వామి మాట్లాడుతూ ప్రజా సంస్కృతిని పాలకులు నిశబ్దం గా మారిస్తే గద్దర్ నిశబ్దాన్ని బద్దలు కొట్టారని అన్నారు. ప్రజా స్వామ్య వాతావరణాన్ని పాలకులు భగ్నం చెస్తున్నారన్నారు.ప్రశ్నించె కవులను,రచయితలను,సామాజిక కార్యకర్తలను అర్బన్ నక్సల్స్ గా కేంద్ర ప్రభుత్వం ముద్ర వెస్తున్నారన్నారన్నారు. ఈ సంవత్సరం లో 145 మందిని అదివాసిలను మవొయిస్టులుగా ముద్రవెసి హత్య చెశారన్నారు.2026 వరకు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమితషా ప్రకటించడం సిగ్గు చెటన్నారు.బ్రహ్మణియ హిందుత్వ ఫాసిజం పెరిగిపోతుందన్నారు.సామ్రాజ్యవాద,కుల అసమానతలకు వ్యతిరేకంగా పొరాడలన్నారు.గద్దర్ ఎంతో మందిని ప్రభావితం చేశారన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ మవొయిస్టులు ప్రకటించిన చర్చలకు సిద్ధమని ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం చర్చలకు అంగికరించాలన్నారు.గద్దర్ అన్న శాంతి యాత్ర చెశారన్నారు. ప్రజా గాయకురాలు అరుణొదయ విమలక్క మాట్లాడుతూ గద్దర్ కు మరణం లేదని స్పష్టం చేసారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలను చెపట్టాలన్నారు. హింస లేని, సమాజం కావాలన్నారు.రాజ్యంగం కల్పించిన జివించె హక్కును కాపాడాలన్నారు.

శాంతిని నెలకొల్పాలన్నారు.ట్రైకార్ చైర్మన్ తెజావత్ బెల్లయ్య నాయక్, జన సేన పార్టి జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్,గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి జి.వి.సూర్యకిరణ్,దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్,,విసికె పార్టి రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్,సినియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు,సాంబమూర్తి,ఆర్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు గద్దరన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ పిఠిక పై ప్రతిజ్ఞ చేశారు. కళాకారుల ఆట,పాటలతో కొనసాగింది.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం

■ **శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మెన్, మాజీ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు ,గ్రామ పెద్దలు, భక్తులు**





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం శ్రీక అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు రాము పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహెూత్సవానికి మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, కుటుంబ సమేతంగా,శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ వైస్ చైర్మెన్ రాజ్ మోహన్ రెడ్డి, శ్రీ సీతారాముల స్వామి వారి కల్యాణ మహెూత్సవ వేడుకల్లో ఆశీనులై స్వామి వారికీ అమ్మవారికి పట్టు వస్త్రాలు మరియు తలంబ్రాలు అందించి ప్రత్యేక పూజలు పాల్గొని కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో కష్టాలు త్యాగాలు కోర్చిన శ్రీ సీతారాముల పవిత్ర బంధం ఆజరామరమైనదని, సత్య ధర్మ పాలనకు, నేటి భావి తరాలకు ఆదర్శనీయుడని, శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను వేడుకున్నానని తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజలకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్ ,బొర్రా దేవి చందు ముదిరాజ్, మేకల వెంకటేష్,మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, గ్రామ పెద్దలు లీడర్ నర్సింహా రెడ్డి దంపతులు, ప్రమీల సాయిలు యాదవ్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి గారి దంపతులు,కోలన్ గోపాల్ రెడ్డి,సరెందర్ రెడ్డి, రుక్మా రెడ్డి, నగేష్ చారీ, జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు బొర్రా చందు,శ్రీకాంత్ రెడ్డి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు బైండ్ల నగేష్, నాగరాజ్ యాదవ్, టేకుల సుధాకర్ రెడ్డి, కోలన్ లక్ష్మణ్ రెడ్డి, ప్రవీణ్, తల్లారి సాయి, ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు


# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్




**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు..ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శ్రీరాముడి అనుగ్రహం, ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో చిత్తరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్,ఆర్.బాలరాజ్, ఇంద్రసేనా గుప్త, ఇంద్రాసేనా రెడ్డి, యాంసాగర్, నరేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రమేష్, యాదగిరి, శ్రీహరి గార్లతో పాటు కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు

# శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రామకోటి పుస్తకాల పంపిణీ







**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుం నగర్ లోని ఆంజనేయస్వామి ఆలయంలో లిశివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బచ్చు మౌనిక ఆంజనేయులులి గారు సహకారంతో రామకోటి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన నాయకులు కొలుకుల జైహింద్. ఏస్ఐ శంకర్ .హాజరై రామకోటిలి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వేసవికాలంలో చిన్నారులలో దైవభక్తిని పెంపొందించడానికి శివాజీ యూత్ అసోసియేషన్ చేసిన ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు శివకుమార్ గన్నారం, సతీష్ షిండే, ఆంజనేయులు గుప్తా, బాచు మౌనిక, వీరేష్, శ్రీ సాయిలు, యశ్వంత్, కూర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో పగడాల ప్రవీణ్ సంతాప కూడిక

**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని స్ట్రీట్ ఫిట్ బస్తీ యూత్ ఆద్వర్యంలో ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా జ్ఞాపకార్థ కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ గాదం ఎలీషా బాబు, పాస్టర్ గోరెముచ్చు ప్రసాద్, పాస్టర్ మర్సకట్ల బాబురావు, స్థానిక పెద్దలు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిషప్ జి ఎలిషా బాబు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం తెలియజేశారు

# శ్రీ రాముడు సమస్త మానవాళికి దేవుడు

- **కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రాముడు ఒక హిందువులకే కాదు సమస్త మానవాళికి దేవుడని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా భారత్ నగర్ కాలనీలో గల హరిహర క్షేత్రంలో సీతా రామ కళ్యాణ మహోత్సవం భక్తుల మధ్య అత్యంత వైభవంగా మేళ తాళాలతో, వేదమంత్రాల నడుమ ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అంగరంగ నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఈఓ సతీష్ లు ముఖ్య అతిథులుగా హాజరై సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ సమస్త మానవాళి ఆచరించ వలసిన ధర్మం శ్రీరాముడు అని అన్నారు. సీతారామచంద్ర స్వామి వారి కృపతో అందరూ వర్ధిల్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ మూర్తి, వెంకటేష్ యాదవ్, సంతోష్, లక్ష్మీనారాయణ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు

# లోక కళ్యాణార్థం శ్రీరాముడిని అనుసరించాలి

- **రామాయణం పఠిస్తే శ్రీరామరాజ్యం విలసిల్లుతుంది**
- **పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 6:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో గల దేవాలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ లో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం, ఫ్రెండ్స్ కాలనీలో గల సాయికీర్తి ఎస్టేట్స్ లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ వేడుకల్లో పాల్గొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్స్, ఆర్డిబి కోకోనట్ గ్రోవ్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ, నవోదయ కాలనీ, అపర్ణ సైబర్ జోన్, అపర్ణ జెనిత్, ఆఫీస్ పేటలో జరిగిన రాములు కళ్యాణంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడలో గల శ్రీ అలర్మేల్ మంగ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన రాములోరి కళ్యాణంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యచంద్ర రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినంన శ్రీ సీతారాములవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రీరామ నవమి సందర్భంగా రాములోరి కళ్యాణం కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన గొప్ప విషయం అన్నారు. సీతారాముల పవిత్ర బంధం నేటి వివాహాలకు ఆదర్శనీయం అని పేర్కొన్నారు. ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో.. ఎంత కాలము రామాయణము చదవబడుతుందో.. ఎంత కాలము రామచంద్రమూర్తిని ఆదర్శముగా తీసుకుని జీవిస్తామో.. అంత కాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుందని, లోకము సుభిక్షముగా ఉంటుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ శ్రీరామ నవమి వేడుకల్లో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, బాలకృష్ణ, విజయభాస్కర్ రెడ్డి, కె.సురేష్ గౌడ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, విజేందర్ రెడ్డి, మాధవరం గోపాల్ రావు, వాసు, నరేందర్ బల్లా, శివ, సంతోష్, జైపాల్, ఇతర నాయకులు, కాలనీలవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.









# అన్నపురెడ్డిపల్లి మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి ఎప్రిల్ 6 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండుగగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్క రోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భాజా భజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి, బుచ్చన్నగూడెం, అబ్బుగూడెం,



రాజాపురం, పెంట్లం, జానకిపురం, జానకిపురం, భీమునిగూడెం, ఎర్రగుంట తదితర ప్రాంతాల్లో రాములోరి కల్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున రాములోరి కల్యాణాన్ని నిర్వహించారు.

## ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అయిన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై హరివర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మునుముందు సాగాలని గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించాలని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సూరజ్ తివారి, కుక్కల రమేష్, కుక్కల రాజు, శివ చౌదరి గోవిందు, అస్లాం, రమణ, మద్దురి రాము, తదితరులు పాల్గొన్నారు.

## హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి బృందం




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ఆయనకు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఎఎంసీ మెంబర్ రాజేందర్, రేష్మ, బోయిన్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహా, చారి, నరసింహా, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, శ్రీధర్ చారి, మామూలుద్దీన్, ముఖ్య నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, భక్తులకు పులిహోర మజ్జిగ పానకం పంపిణీ

**భద్రాచలం ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా భద్రాచల పట్టణంలోని బస్టాండ్ పక్కన దుర్గా గుడి ఆవరణంలో శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పానకం పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసి అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు మజ్జిగ పులిహోర పానకం పంపిణీ చేయడం సభ్యులకు ఆనందంగా ఉందని కొంతైనా భక్తులకు సెద తీర్చేందుకు అవకాశం కల్పించిన వారం అవుతామని అన్నారు

# శ్రీరాముడి జీవితం అందరికీ ఆదర్శనీయం

### ■ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీ రామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుందన్నారు. శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలన్నారు. సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా అద్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఎఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆల్విన్ కాలనీ డివిజన్‌లో వైభవంగా శ్రీ రామ నవమి వేడుకలు

### ■ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని పలు దేవాలయాలలో శ్రీ సీతా రాముల వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు భక్తజనులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం నెరవేర్చే మార్గంలో శ్రీరాముని జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. ఇలాంటి పవిత్ర వేడుకల ద్వారా సమాజంలో సద్భావన, శాంతి, ఐక్యత మరింత పెరగాలన్నారు.

# కూకట్‌పల్లిలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

### ■ పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా అల్లాపూర్, పి ఆర్ నగర్ మోతీ నగర్, భరత్ నగర్, మూసాపేట, ఫతేనగర్, జింకలవాడ, దీన్ దయాల్ నగర్, బాలనగర్, బేగంపేట తదితర ప్రాంతాలలోని పలు దేవాలయాల లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారమన్నారు. భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శమన్నారు. ఆ దివ్యమైన బంధాలు ప్రజల జీవితంలోనూ ప్రతిఫలించాలని ఆకాంక్షిస్తూ, శ్రీరాముని ఆశీస్సులు ప్రజల కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివేకానంద నగర్‌లో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి బాగ్ అమీర్, వివేకానంద నగర్ డివిజన్ లోని శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతా రాములు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పల్లకిసేవా ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు వారి కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు రమణ వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతా రాములు కళ్యాణాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించి సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ పవిత్ర వేడుక భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది

## శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొన్న గొట్టేముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ లోని సంగీత్ నగర్, హనుమాన్ నగర్, ప్రగతినగర్, ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, పాపారాయుడు నగర్ ల లోని ఆలయాలలో శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 06, (నవభూమి ప్రతినిధి) :** శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం కూకట్‌పల్లీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వామివారి దివ్యదర్శనమును గావించారు, తదనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనలతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ని సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన ఆలయానికి వచ్చినటువంటి శ్రీరామ భక్తులకు అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీరామ మందిరం ఆవరణలో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

- భారీగా తరలివచ్చిన భక్త జనం
- పట్టు వస్త్రాలు ,వడి బియ్యం సమర్పించిన వివిధ దేవాలయాల కమిటీలు

**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :**శ్రీరామనవమి సందర్భంగా నేరేడ్మెట్ లోని చారిత్రాత్మకమైన శ్రీరామ మందిరంలో 73 వ శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవాన్ని నేరేడ్మెట్ ప్రాంతం నివాసితులు జనగామ రాజు సునీత దంపతులు , గద్దం సురేష్ , సబిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడ్ మెట్ ప్రాంతంలోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ , మూడు గుడుల దేవస్థానం కమిటీల ఆధ్వర్యంలో శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు, వడి బియ్యం సమర్పించడానికి బ్యాండ్ మేళాలతో తరలివచ్చారు .ఈ సందర్భంగా శ్రీరామ మందిరం కమిటీ ఆధ్వర్యంలో వివిధ దేవాలయాల కమిటీల నిర్వాహకులను శాలువాతో సన్మానించి వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ ఇక్కడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శ్రీరామ మందిరం కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామయ్య కళ్యాణ మహోత్సవంలో హైదరాబాద్ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు



**ఖైరతాబాద్ ఏప్రిలజ్ 06 (నవ భూమి ప్రతినిధి):** దేశంలో నగరంలో జై శ్రీ రామ్..జై జై శ్రీ రామ్.. దివ్యనామ స్మరణంఈరోజు శ్రీ రామ నవమి పర్వదినం శుభ సందర్భంగా పటాన్ చెరు లో శ్రీ సీతారామయ్య కళ్యాణ మహోత్సవంలో హైదరాబాద్ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు, చాలా అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించిన ఆలయ పెద్దలు, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీ రామ అశేష భక్త జనులకు మహా ప్రసాదం (అన్న ప్రసాదం) వితరణ కార్యక్రమం నిర్వహించి దాతలకు వారికి కూడా హృదయపూర్వక అభివాదాలు, కృతజ్ఞతలు తెలిపారు....

## పూలే, అంబేద్కర్ జయంతిలను జయప్రదం చేయండి

### బిసి దళిత సంఘాల పిలుపు

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)**ఈనెల ఏప్రిల్ 14వ తేదీలలో మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతి కార్యక్రమాలను జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఘనంగా నిర్వహించాలని కేవలం విగ్రహాలకు దండలు మాత్రమే కాకుండా ప్రజలకు మహనీయుల చరిత్రను తెలియజేసేటట్టు వాడవాడల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని నేడు శ్రీనివాస్ నగర్ ఈ సేవ కేంద్రం వద్ద బీసీ హక్కుల సాధన సమితి మరియు దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సమావేశమై ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ప్రవీణ్, కృష్ణ,సదానంద్, ఉమా మహేష్, శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వెంకటేష్, బాబు,జంబు మరియు హరినాథులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 6:** ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ లో బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావులు బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారిక అండగా ఉండాలన్నారు. అనంతరం పార్టీ కోసం సిద్ధాంతం కోసం ఫలితం ఆశించకుండా అనేక సంవత్సరాలుగా కష్టపడుతున్న బిజెపి సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, దుద్దుకూరు వెంకటేశ్వర్ రావు, అర్కార శ్రీరామారావు, ఒక్క లంక సుబ్రహ్మణ్యం, డోకుపర్తి రవీందర్, మందటపు సుబ్బారావు లను ఘనంగా సన్మానించారు. అనేకమంది త్యాగాలు చేసి సిద్ధాంతం కోసం పనిచేసి అమరులైనారు వారి త్యాగాల ఫలితమే ఈరోజు అధికారంలోకి వచ్చి పేద ప్రజలకి మంచి చేయడం జరుగుతుంది అమరులైన వారందరినీ ఈరోజు స్మరించుకోవటం మన బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని పేదలకు మంచి చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్యామ్



రాథోడ్, జ్వాలా నరసింహారావు, కొలిపాక శ్రీ దేవి, మంద సరస్వతి, పమ్మి అనిత, విజయ రెడ్డి, గడిల నరేష్, కుమిలి శ్రీనివాస్, మందడపు దిలీప్ రెడ్డి,బండ్ల రీగన్ ప్రతాప్, డీకొండ శ్యామ్ నాగమణి నీలిమ దార్న శంకర్ మోరం కిరణ్ కుమార్,రుద్ర ప్రతాప్ ,వెగ్గలం జగదీష్ , మోహన్ నాయక్ రేఖ సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## సీతారాములు కళ్యాణంలో మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)**శ్రీరామనవమి సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రుక్మిణి సత్యభామ సమేతశ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించినటువంటి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె. యం. ప్రతాప్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలో పాల్గొన్న పిసిసి కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో శ్రీ రామ నవమి సందర్భంగా నిర్వహించిన రాములవారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలలో పాల్గొన్న లిటీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

## శ్రీరామనవమి వేడుకలో పాల్గొన్న బిజెపి నాయకులు భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(, నవభూమి ప్రతినిధి):**నియోజకవర్గ పరిధిలోని జైరాం నగర్,కుత్బుల్లాపూర్ గ్రామం,బీరప్ప నగర్,వెంకటేశ్వర నగర్,గణేష్ నగర్,శ్రీరాం నగర్,వాజపేయి నగర్,అయోధ్య నగర్,అంగడిపేట్, చింతల్,గాయత్రి నగర్,రామ్ రాజ్ నగర్,శ్రీని ఎవెన్యూ,బ్యాంక్ కాలనీ,ఎం.ఎన్ రెడ్డి నగర్,ఎం.ఎన్ రెడ్డి నగర్(హనుమాన్ టెంపుల్ )పలు కాలనీ లలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ కమిటీ సభ్యులు నిర్వహించిన శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవలి కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

## సీతారాముల కల్యాణ మహోత్సవం

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి):** రామనవమి సందర్భంగా నిజాంపేట్ లో వెలసినటువంటి శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం మరియు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ వేడుకలకు ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి గార్లు పాల్గొని సీతారామచంద్ర స్వామివార్లకు తలంబ్రాలు మరియు పట్టు వస్త్రాలు సమర్పించుకొని వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, కుమార్ యాదవ్, కృష్ణమరాజు, శ్రీశైలం యాదవ్, సత్తిరెడ్డి, ప్రేమ్ కుమార్, మౌలేశ్వరరావు, శ్రీనివాసరాజు మీసాల రాజు, ప్రశాంత్ రెడ్డి,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి)** శ్రీరామనవమి సందర్భంగా గాజులరామారం, నిజాంపేట్ మున్సిపాలిటీ ప్రగతి నగర్, రాజీవ్ గృహకల్ప, కెటిఆర్ కాలనీ, పూజిత కాలనీలలో మాజీ ఎమ్మెల్యే, గంగ శ్రీశైలం గౌడ్ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీరాములవారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు.. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.దేశం నలుమూలల ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరాముడిని కొలిచే పవిత్రమైన పర్వదినం శ్రీరామనవమి అన్నారు.. సీతారాముల ఆశీస్సులతో, చల్లని దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.. శ్రీరాముడు అనుగ్రహంతో ప్రజాపాలనలో, ప్రజాప్రభుత్వం, ప్రజాసంక్షేమంలోముందుకెళ్లాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, శంకర్ యాదవ్, కోలన్ మహిపాల్ రెడ్డి, యువకిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్, సుధీర్ రెడ్డి, అశోక్, రంగారాయ్ ప్రసాద్, రవికుమార్, రామకృష్ణ, నాని, శరత్ చౌదరి,ఇంద్రాసేన రెడ్డి,శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డితో పాటు కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు..





# శ్రీరామనవమి సందర్భంగా జైశ్రీరామ్ జెండాల పంపిణీ

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 6:(నవభూమి ప్రతినిధి** )శ్రీరామనవమి సందర్భంగా జైశ్రీరామ్ జెండాల పంపిణీఈరోజు శ్రీరామనవమి సందర్భంగా హిందూ సనాతన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముని జెండాలను నిజాంపేట లోని బండారి లేఔట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో భక్తులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సనాతన ధర్మసేన సభ్యులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రజల అందరిపైనా ఉండాలని మన హిందూ సనాతన ధర్మాన్ని భవిష్యత్తు తరాలకు అందించడానికి ప్రతి ఒక్క హిందువు తమ ఇంటి పైన శ్రీరాముని జెండా ఎగర వెయ్యాలని ఉద్దేశంతో శ్రీరాముని జెండాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్ గుప్తా, సచిన్, కూన ప్రసాద్, సుమన్, రమణ, వివిధ హిందూ బంధువులు కాలనీవాసులు భక్తులు పాల్గొని జెండాలను స్వీకరించడం జరిగింది. రామనవమి సందర్భంగా హిందూ సనాతన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముని జెండాలను నిజాంపేటలోని బండారి లేఔట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో భక్తులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సనాతన ధర్మసేన సభ్యులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రజల అందరిపైనా ఉండాలని మన హిందూ సనాతన ధర్మాన్ని భవిష్యత్తు తరాలకు అందించడానికి ప్రతి ఒక్క హిందువు తమ ఇంటి పైన శ్రీరాముని జెండా ఎగర వెయ్యాలని ఉద్దేశంతో శ్రీరాముని జెండాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్ గుప్తా, సచిన్, కూన ప్రసాద్, సుమన్, రమణ, వివిధ హిందూ బంధువులు కాలనీవాసులు భక్తులు పాల్గొని జెండాలను స్వీకరించడం జరిగింది





# సీఎం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతల అరెస్టు అక్రమం

- ప్రజాస్వామ్యతవాదులు ఖండించాలి
- మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకనేపల్లి

**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 6 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో సీతారామ కళ్యాణానికి వస్తున్న సందర్భంగా శని, ఆదివారాల్లో ఖమ్మం జిల్లాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ ప్రజా సంఘాల కార్యకర్తలను, నాయకులను అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాజ్యాంగబద్ధంగా రాజకీయ కార్యకలాపాల నిర్వహిస్తున్న సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులను, కార్యకర్తలను ముఖ్యమంత్రి భద్రాచలం రావడానికి పోలీసుల అక్రమ అరెస్టుకు సంబంధం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రజాస్వామ్యక పద్ధతిలో బడుగు బలహీన వర్గాల తరఫున వారి సమస్యలపై పోరాటాల నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీని అరెస్టులతో భయపెట్టలేరన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి పర్యటనకు మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి, అరెస్టులు చేయించటం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పరిష్కరించాలన్నారు.

ఏడో గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పరిరక్షణ కాపాడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి పై ఉందన్నారు. అవాస్తవ మోసపూరిత వాగ్దానాలతో ప్రపంచ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలు ప్రశ్నించటాన్ని భరించలేకపోతున్నారన్నారు. గత పాలకులకు, ప్రస్తుత పాలకులు ప్రజా ఉద్యమాలను అణిచివేయటం లో ఏమాత్రం తేడా లేదన్నారు. ప్రజల్లో భ్రమలు కల్పించి మోసగించడంలో ఇద్దరూ ఒకటే అన్నారు పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు ప్రజా సమస్యల మీద నిరంతర ఉద్యమాలు చేస్తూనే ఉంటారన్నారు. అక్రమ అరెస్టులకు ప్రజలు భయపడరు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేకంగా అరెస్టు చేయడం అంటే, ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమే నన్నారు. ప్రజా ఉద్యమాలను చూసి సహించలేని స్థితకి కాంగ్రెస్ పాలకులు వచ్చారన్నారు. జిల్లావ్యాప్తంగా ఖమ్మం నగరంలో ఆవుల అశోక్, కే శ్రీనివాస్, ఎన్ ఆజాద్, మణుగూరులో టీ యు సి ఐ నాయకుడు ఆర్ మధుసూదన్ రెడ్డి, తదితరులను అరెస్ట్ చేశారన్నారు.ఇది సరైన చర్య కాదన్నారు. ప్రజా సంఘాలను పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడం మానుకోవాలని గోకనేపల్లి డిమాండ్ చేశారు.

